# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 19 మార్చి 2023


## జీసీపీ గుర్తింపులకు డ్రోన్ల సహాయంతో సర్వే



ఓబులవారిపల్లె, మార్చి 18, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలోని గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ల (జీసీపీ) ద్వారా పాయింట్లను గుర్తించి డ్రోన్ల ద్వారా భూములను రీ సర్వే చేసేందుకు జీసీపీ పాయింట్లను సచివాలయ సర్వేయర్లు యుద్ధప్రాతిపదికన సర్వే పనులు చేపడుతున్నారు. శనివారం గత వారం రోజుల నుంచి చిన్నఓరంపాడు, ఓబులవారిపల్లె, కొర్లకుంట, ముక్కవారిపల్లె తదితర గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ల గుర్తింపులను చేపట్టినట్లు మండల సర్వేయర్ భవానీ తెలిపారు. డ్రోన్ల ద్వారా భూ సర్వేలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా జీసీపీలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు రవితేజ, సాయి, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు ఉన్నారు.

## భూమి కన్వర్షన్ కోసం ఆర్డీవో పరిశీలన

పీలేరు, మార్చి 18 ప్రభాతవార్తః



భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో రంగస్వామి

మండల పరిధిలోని యర్రగుంటపల్లెలో బాలకష్ణంరాజుకు సంబంధించిన 783-4లో 64 సెంట్లు, 784-2లో 2.62 సెంట్లుతో పాటు గూడరేవుపల్లె గ్రామానికి చెందిన మహేశ్వరరెడ్డికి చెందిన 203-4లో 6 ఎకరాలుకు పైగా భూమి కన్వర్షన్ చేసేందుకు శనివారం రాయచోటి ఆర్డీవో రంగస్వామి పరిశీలించినట్లు ఆర్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ భూములు ప్రభుత్వం కన్వర్షన్ చేయాలంటే ఉన్నతాధికారుల దష్టికి తీసుకుపోవాలని వాటి కన్వర్షన్ కోసం ఆర్డీవో స్థాయి అధికారి పరిశీలన చేసి కన్వర్షన్‌కు సిఫారసు చేస్తారని అదే క్రమంలో భాగంగా పై రైతుల భూములు కన్వర్షన్ చేసేందుకు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పీఏ బాలకష్ణంరాజు స్తానిక వీఆర్వో యోగానంద

# పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి విజయం

### - 7,543 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థిపై విజయం

### - టిడిపి విజయానికి కీలకంగా పిడిఎఫ్, బిజెపి అభ్యర్థి రెండో విడత ఓట్లు

అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం (కడప-అనంతపురం-కర్నూలు) ఎమ్మెల్సీగా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించారు. టిడిపి, వైసీపీ అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో ఉత్కంట భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో చివరకు 7,543 ఓట్లతో టీడీపీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి వైసిపి అభ్యర్తి వెన్నపూస రవీంద్రారెడ్డిపై విజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో టిడిపి విజయం సాధించడం విశేషం. టిడిపి అభ్యర్థి విజయానికి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, బిజెపి అభ్యర్థి రాఘవేంద్రకు చెందిన 2వ ప్రాధాన్యత ఓట్లు లెక్కించడం ద్వారానే టిడిపికి అనూహ్య విజయవం లభించింది. బిజెపి, పిడిఎఫ్ అభ్యర్థుల రెండో విడత ఓట్ల లెక్కింపు జరిగే వరకు అంటే.. 44 మందిని ఎలిమినేషన్ చేసే వరకు వైసిపి అభ్యర్థి మెజార్టీలో ఉన్నారు. చివరిలోనే అనూహ్యంగా వైసీపీ వైపు ఉన్న విజయం టిడిపి వైపు మారిపోయింది. ఓట్ల లెక్కింపులో చివరకు టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి 1,09,781 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి 1,02,238 ఓట్లు లభించాయి. దీంతో 7543 ఓట్లతో రాంగోపాల్‌రెడ్డి గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రకటించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి 49 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటంతో బ్యాలెట్ పేపర్లు కూడాచాలా పెద్దగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు జాప్య మవుతూ వచ్చింది. గురువారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. శనివారం రాత్రి 8గటలకు ఓట్ల లెక్కింపు



కార్యక్రమం పూర్తి అయింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోటీల్లో పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజు 3వ స్థానంలో నిలవగా, బిజెపి మద్దతుతో పోటీ చేసిన రాఘవేంద్ర నాల్గవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో తొలి విడత ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు శనివారం తెల్లవారు జామున పూర్తి అయింది. తొలివిడతలో 11 రౌండ్లు ఎంచిన తర్వాత కూడా వైసీపీ అభ్యర్థికి దాదాపు 2వేలు మెజార్టీ వచ్చింది. మొదటి నుంచి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మెజార్టీ వచ్చింది. రెండో విడతలో 46వ అభ్యర్థి ఎలిమినేన్ వరకు వైసీపీ అభ్యర్తికే మెజార్టీ ఓట్లు ఉన్నాయి. 47వ ఎలిమినేషన్ కింద బిజెపి అభ్యర్థి రాఘవేంద్ర ఓట్లు లెక్కించినప్పుడు వైసిపి అభ్యర్థికి 98,886 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థికి 99,895 ఓట్లు లభించాయి. ఆ విధంగా బిజెపి అభ్యర్థి రాఘవేంద్రకు సంబంధించి రెండో విడత ఓట్ల లెక్కించడం ద్వారా 1009 ఓట్లు టిడిపికి వచ్చాయి. దీంతో అప్పటికే వైసీపీకి ఉన్న మెజార్టీని దాటివేసి దాదాపు 400 ఓట్ల దాకా టిడిపి అభ్యర్థికి మెజార్టీ వచ్చింది. ఆ తర్వాత పిడిఎప్ అభ్యర్థి పోతుల నాగరాజు ఓట్లు లెక్కించినప్పుడు అనూహ్యంగా తెలుగుదేశం పార్టీకి దాదాపు 7వేల ఓట్లు వచ్చాయి. దీంతో చివరకు 7543 ఓట్లతో టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిపై గెలిచినట్లు అయింది. రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు టిడిపి పోటీ చేసి మూడింటినీ విజయం సాధించడం విశేషం. టీచర్స్ ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లోనూ వైసీపీ విజయ గెలిచి కొద్ది ఓట్ల తేడాతో బయటపడినట్లు అయింది. ఇదిలా ఉండగా ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని మళ్లీ లెక్కించాలని వైసీపీ ఫిర్యాదు చేసినప్పటికీ, ఓట్ల లెక్కింపు కేంద్రం బయట నిరసన వ్యక్తం చేసినప్పటికీ అధికారులు ఫలితాన్ని ప్రకటించారు. కాగా ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసనాయుడు తదితర నాయకులు ఓట్ల లెక్కింపు కేంద్రంలో టీడీపీ తరుపున పర్యవేక్షించారు.

### కర్నాటక ఎన్నికల సందర్భంగా

## అన్నమయ్య జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుంది

### కలెక్టర్ గిరీష పిఎస్





పీలేరు, మార్చి 18 ప్రభాతవార్తః

కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సరిహద్దు జిల్లా అయిన అన్నమయ్య జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో నిరంతరం పటిష్టమైన భద్రత, ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కర్ణాటక రాష్ట్రానికి చెందినా ఎన్నికల అధికారులకు వివరించారు. శనివారం పుట్టపర్తి జిల్లా చిలమత్తూరు చెక్ పోస్ట్ సమీపంలో రక్షక అకాడమీ నందు కర్ణాటక రాష్ట్రానికి రాబోయే ఎన్నికల సందర్భంగా ఏర్పాట్లపై సరిహద్దు ప్రాంతాలలో ఉన్న జిల్లాల కలెక్టర్లతో మరియు ఎస్పీ లతో రవాణా, ఎక్సైజ్ శాఖ, ఉన్నతాధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తీరుపై చిక్బల్లాపూర్ ఎన్నికల అధికారి ఎన్ ఎం నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర ఎన్నికల అధికారులు మాట్లాడుతూ త్వరలో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల రానున్నాయని, ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరుపై సరిహద్దు జిల్లాల అధికారులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అందుకు సరిహద్దు జిల్లాల అధికారులు సహాయ సహకారాలు కావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత కుమార్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు జిల్లా అయిన సత్య సాయి జిల్లాలో 15 మండలాల ఉన్నాయని, ప్రతి మండలంలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు, గట్టి భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. త్వరలో జిల్లాలోని రవాణా శాఖ, ఎక్సైజ్ శాఖ, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ మదనపల్లి డివిజన్ కు సరిహద్దు ప్రాంతాలలో నిమ్మకాయలపల్లి, అంకాల మడుగు, చిలకల నేర్పు, కందలమర్రి, ఇనుములపాడు, చెక్ పోస్ట్ లలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ, శ్రీ సత్య సాయిజిల్లా ఎస్పీ, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో పటిష్టమైన భద్రతను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, రవాణా శాఖ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో భారీ వర్షం

### రోడ్లపై ప్రవహించిన డ్రైనేజి నీరు

రాజంపేట అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త



రాజంపేటలో పోస్టాఫీసు వద్ద రహదారిపై ప్రవహిస్తున్న వర్షపునీరు

అల్పపీడన ద్రోణితో రాజంపేట పట్టణంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రి 7.30 గంటల నుంచి 8.30 గంటల వరకు ఉరుములు మెరపులతో భారీ వర్షం కురిసింది. ప్రజలు ఉరుములతో బెంబేలెత్తారు. పిడుగులు కూడ పడినట్లు తెలుస్తోంది. పట్టణంలోని పోస్టాఫీసు, గడ్డివీధి, ప్రధాన రహదారి, ముకుందారగడ్డ, బాలాజినగర్‌లో డ్రైనేజిలు పొంగి ప్రవహించాయి. రోడ్డుపైకి మురికినీరు చేరి దుర్గంధంగా మారింది. సుమారు 3 సెం.మి పైబడి వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. మరో వైపు అకాల వర్షాలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యానవన పంటలు సాగుచేసి రైతులు అకాల వర్షానికి వణికిపోతున్నారు.

## సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు వేగవంతం చేయాలి

### టిటిడి జెఈవో వీరబ్రహ్మాం





కోనేరును పరిశీలిస్తున్న జెఈవో వీరబ్రహ్మాం, ఆలయ పరిసరాలును పరిశీలిస్తున్న జెఈవో

ఒంటిమిట్ట, మార్చి18 ప్రభాతవార్త:

వచ్చే నెల 5వతేదీన జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి ఏర్పాట్లు వేగవంతం చేయాలనిటిటిడిజెఈవో వీరబ్రహ్మాం తెలిపారు. శనివారం ఆయన కాల్యాన వేదిక పనులను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వేదిక వద్ద జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రాంగణమంతా సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. లక్షలాదిగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కల్యాణం రోజున అన్న ప్రసాదాలు, త్రాగునీరు, మజ్జిగ, తలంబ్రాలు పంపిణీ చేయాలన్నారు. ఆలయం పరిసర ప్రాంతాలలో తగినన్ని తాత్కాలిక మొబైల్ మరుగుదొడ్డు ఏర్పాటు చేయాలన్నారు. పరిశుభ్రత పారిశుద్ధ్యం నిర్వహిణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం జెఈవో అధికారులతో కలిసి కల్యాణ వేదిక, ముఖ్యమంత్రి విడిది చేసే భవనం, ఆలయ పరిసరాలు, పుష్కరిణి, వాహనమండపము, అన్నప్రసాదాలు, త్రాగునీరు పంపిణి ప్రాంతాలను పరిశిలించి ఆదికారుకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఈ నాగేశ్వరావు, షణ్ముణకుమార్, క్యాటరింగ్ ఆదికారి శాస్త్రి పాల్గోన్నారు.

## విద్యార్థులకు విద్యా విధానాన్ని సక్రమంగా అందించాలి

### విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### పాఠశాల తనిఖీల్లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

రాయచోటి, మార్చి 18 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా విధానాన్ని విద్యార్థిని, విద్యార్థులకు విద్య సక్రమంగా అందించాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కో-ఆపరేటివ్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రాయచోటిలోని నేతాజీ సర్కిల్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు పరిశీలించి పనులు ఆలస్యంగా చేస్తుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాయచోటిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి నేరుగా నాలుగో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన పాఠ్యాంశంలోని కొన్ని ప్రశ్నలకు విద్యార్థుల నుంచి సమాధానం రాబట్టారు. సిలబస్ పూర్తికాకుండా ఫార్మేటివ్ 4 పరీక్షను విద్యార్థులు ఎలా రాస్తారని, సిలబస్ పూర్తి చేయనందుకు ఉపాధ్యాయుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. క్లాస్ టీచర్ విద్యార్థులకు సకాలంలో విద్యాబోధన పూర్తి చేశారా లేదా విషయాన్ని హెచ్‌ఎం, ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ ఎందుకు పర్యవేక్షణ చేయలేదు అని మండిపడ్డారు. విద్యార్థులను ఉపాధ్యాయులు స్వంత బిడ్డల్లా చూసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయులు, హెచ్‌ఎం, ఎంఈఓ, డిప్యూటీ డిఇఓలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రాయచోటి కో-ఆపరేటివ్ కాలనీలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా నిల్వ ఉంచిన కోడిగుడ్లు, చిక్కిల్లో క్వాలిటీ, ఎక్స్పైరీ డేట్ లను పరిశీలించారు. విద్యార్థులకు కోడిగుడ్లను సకాలంలో అందించకపోవడం గమనించడంతో ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతివారం మధ్యాహ్నం జగనన్న గోరుముద్దను పరిశీలించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, తీరు తెన్నులు పరిశీలించి స్వయంగా విద్యార్థికి గోరుముద్దను తినిపించి రుచి చూశారు. ఈ తనిఖీలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఇఓ పురుషో



త్తం, డిప్యూటీ డిఇఓ వరలక్ష్మి, ఎంఇఓ రమాదేవి, తహసీల్దార్ ప్రేమంత్ కుమార్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

#### కష్టమైన సబ్జెక్టునే ఇష్టంగా చదవాలి



విద్యార్థులు కష్టమైన సబ్జెక్టుని ఇష్టంగా చదవాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ సూచించారు. శనివారం మధ్యాహ్నం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థుల ఫార్మేటివ్-4 గతం జవాబు పత్రాలను ట్యూబ్‌లను ఎన్ని నిమిషాలు ఉపయోగించారో విద్యార్థుల వారీగా వివరించారు. విద్యార్థులందరూ సగటున 4000 నిమిషాలకు తక్కువ కాకుండా ఉపయోగించి ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ట్యాబ్‌లో గణితం సబ్జెక్టు నందు ఎక్కువ నిమిషాలు ఉపయోగించిన రుక్సానాను అభినందించారు. బైజూస్ అప్లికేషన్‌తో కూడిన ట్యాబ్ విలువ ఎంతో తెలుసా అని విద్యార్థులను ప్రశ్నించారు. దాదాపు 30 వేల రూపాయల విలువ చేస్తుందని దానిని బాగా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఎంత మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు ఇచ్చారని ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ట్యాబ్‌లు ఉపయోగిస్తున్నారా లేదా పరిశీలించారు.

## వేసవి దుక్కులతో రైతుకు బహుళ ప్రయోజనాలు

- లోతు దుక్కులు పాటించండి, అధిక దిగుబడులు సాధించండి
- వేసవి దుక్కులు చేసుకుందాం.. చీడ పీడలను నివారించుకుందాం
- చెరువు మట్టిని చేసుకు తోలుకుందాం - పంట దిగుబడులను పెంచుకుందాం
- లోతు దుక్కులు పాటిద్దాం - నేతలను సారవంతం చేసుకుందాం

జమ్మలమడుగు, మార్చి 18, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని రైతు సోదరులందరూ కూడా తమ పొలాల్లో వేసవిలో లోతు దుక్కులను తప్పనిసరిగా చేసుకోవాలని ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ వేసవిలో లోతు దుక్కులను పాటించి రాబోయే ఖరీఫ్ సీజన్‌కు చీడ పీడలు ఆశించకుండా అలాగే కలుపు సమస్య లేకుండా భూమి సారవంతమై అధిక దిగుబడి పొందేలా ప్రతి రైతు వేసవి యాజమాన్య పద్ధతి అయిన లోతు దుక్కులను చేసుకోవాలన్నారు. లోతు దుక్కులు చేసుకోవడం వల్ల రైతు అనేక రకాలుగా ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.

#### లోతు దుక్కుల వల్ల కలిగే ప్రయోజనాలు

రైతులు లోతు దుక్కులు చేయడం వల్ల భూమి పైన ఉన్న పై పొర మట్టి కిందికి పడి కలుపు మొక్కలు, గడ్డి జాతి మొక్కలు అలాగే పైరుకు ఆశించే వివిధ రకాల చీడ జాతికి చెందిన గుడ్లు, మరియు లార్వాలు, భూమి అడుగు భాగంలో మట్టి కింద పడి చనిపోతాయి. అలాగే కలుపు జాతి మొక్కలు మట్టి కింద పడి కుళ్లి పోయి తదుపరి మరలా పొలంలో మొలకెత్తకుండా అరికట్టవచ్చును. లోతు దుక్కు చేయడం వలన భూమిపైన ఉన్న పై పొర మట్టి అడుగు భాగంలో పడి నేల వదులుగా అవడం వల్ల వేసవిలో పడ్డ వర్షపు నీరు భూమిలో ఇంకిపోయి భూమి సారవంతం అవడమే కాకుండా మట్టి అడుగు భాగంలో పడ్డ వివిధ రకాల కలుపు మరియు గడ్డి జాతి మొక్కలు పూర్తిగా కుళ్లి పోయి నేలలో కలిసిపోయి ఎరువుగా తయారై భూమి సారవంతం చెందును. లోతు దుక్కులు చేయడం వల్ల పొలంలో సమస్యాత్మక కలుపు జాతి మొక్కలు అయిన తుంగ, గరిక, వయ్యారి భామ, గోర్లాక్, తుత్తురు బెండ, ఆకు జాతి కలుపు మొక్కలు మొదలగు వాటి కలుపు మొక్కల బెడద నుంచి లోతు దుక్కుల ద్వారా ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు. లోతు దుక్కులు చేయడం చీడ పీడల ఉధృతిని తగ్గుతుందన్నారు.

#### లోతు దుక్కులు చేసుకునే విధానం

లోతు దుక్కులను రెండు రెక్కల నాగళ్లతో కానీ లేదా మూడు రెక్కల నాగళ్లతో కానీ, ట్రాక్టరు సహాయంతో వాలుకు అడ్డంగా దున్నుకోవాలి. అలాగే పల్లెపు నాగళ్లతో కానీ లేదా మోల్డ్ బోర్డ్ నాగలితో కానీ లోతు దుక్కులను చేసుకోవాలి. లేదా సబ్ సాయిలర్ అనే పరికరా ద్వారా లోతు దుక్కులను చేసుకోవచ్చు. ఈ పరికరాలను ఆయా ప్రాంతాలను బట్టి ఆయా నేలలను బట్టి రైతులు ఉపయోగించుకుంటారు.

**లోతు దుక్కులు చేసుకునే సమయానికి ముందు పాటించాల్సిన మెళకువలు..**

లోతు దుక్కులు చేయడానికి ముందుగా వేసవిలో దిబ్బల్లో ఉన్న పశువుల ఎరువును పొలంలో చల్లుకొని తదుపరి లోతు దుక్కులు చేయడం వల్ల నుంచి సారంతమైన నేలగా తయారవుతుంది. అలాగే పొలాల్లో పంట కోత అనంతరం మిగిలిపోయిన అవశేషాలకు నిప్పు పెట్టి కాల్చకుండా అలాగే భూమిపైన ఉన్న ఉంచి లోతు దుక్కులు చేయడం వల్ల భూమిలో పంట అవశేషాలు కుళ్లి పోయి మంచి ఎరువుగా తయారు చేసి పొలం సారవంతం చెందుతాయన్నారు. ప్రతి రైతు వాలుకు అడ్డంగా లోతు దుక్కులు చేయడం అధిక దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందండి లోతు దుక్కులు రైతుకు శ్రీరామ రక్ష లాగా ఉపయోగపడతాయని ముద్దనూరు మండల వ్యవసాయాధికారి తెలిపారు.

## జగన్ రెడ్డి పని అయిపోయింది

### ఇప్పటికైనా మిగిన ఏడాది అయినా పద్దతిగా పాలించు

### మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

కడప కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గాల్లో 108 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి తూర్పు రాయలసీమ, ఉత్తరాంధ్రలో కంచర్ల శ్రీకాంత్, చిరంజీవి 60 వేలకు పైగా ఓట్ల మెజారిటీ సాధించారు. పశ్చిమ రాయలసీమలోనూ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయం ఢంకా మోగింది. సీఎం జగన్ రెడ్డి సొంత జిల్లా కడప ఉన్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చు కాకుండా ఓటర్లకు రూ.40 కోట్లు పంచారు. మా టీడీపీ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా కష్టపడి పనిచేసి ప్రజామోదం పో ందారు. వైసీపీ నాలుగేళ్ల పాలన తర్వాత జగన్ రెడ్డిని ఆయన సొంత కడప గడపలోనే ప్రజలు ఓడించారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే శక్తి ఉన్న వారందరూ విషయం తెలుసుకుని ఇక మీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని తేల్చేశారు. ఆరు, ఏడు తరగతులు చదివిన వారిని కూడా పట్టభద్రులుగా దొంగ ఓట్లు చేర్చినా మీకు ఓటమి తప్పడం లేదు..మీకు ఇంతకన్నా సిగ్గు చేటు ఇంకొకటి లేదు. వై నాట్ 175 అనడం మీ నియంత పోకడలకు నిదర్శనం...ఈ రోజు 108 నియోజకవర్గాల ప్రజలు మీకు గుణపాఠం చెప్పారు. నియంతలకు మనుగడ లేదని చరిత్ర చెబుతోంది. ప్రతిపక్షం లేకుండా చేయడానికి కుట్రలు చేశారు. ప్రజాస్వామ్యం



బతకాలంటే ప్రతిపక్షం ఉండటం తప్పనిసరి. మీ బిడ్డ, మీ బిడ్డ అంటూ ప్రజల గొంతు కోశారు. మీ నియంత పోకడలకు విద్యావంతులు ఓ గుణపాఠం చెప్పారు. మీ నియంత పాలన ఇక కుదరదని, ఇక ప్రభుత్వాన్ని మట్టిలో కలిపేస్తామని స్పష్టంగా హెచ్చరించారు. మీ బిడ్డ మీ బిడ్డ అంటున్నావు. మా బిడ్డ అయితే రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేకుండా చేస్తావా, పెళ్లికానుక ఎత్తేస్తావా, చంద్రన్న బీమా లేకుండా చేస్తావా, పులివెందులలో మైక్రో ఇరిగేషన్ లేకుండా చేసేస్తావా మీరు చెప్పే మాటలకు, చేస్తున్న పనులకు పొంతన ఉందా మేం మీలా వై నాట్ 175 అనడం లేదు. జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను నీ సొంత ఎస్టేట్ అనుకున్నారా అని ధ్వజమెత్తారు. ఇప్పటికై కళ్లు తెరిచి విర్రవీగడం ఆపి మిగిలిన ఏడాదిలో అయినా పద్ధతిగా పాలించు వైసీపీ నేతల అడుగులకు మడుగులు ఒత్తుతున్న కొందరు పోలీసులు ఇప్పటికైనా పద్దతి మార్చుకోండి అని హితవు పలికారు.

## చెయ్యేరు వరదల్లో సర్వస్వం కోల్పోయిన కుటుంబాల్లో ఆరుగురికి ఎపిఎండిసిలో ఉద్యోగాలు

రాజంపేట అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త

చెయ్యేరు వరదల్లో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎట్టకేలకు మానవతా దృక్పథంతో ఉద్యోగ అవకాశాలను కల్పించారు. బాదిత కుటుంబాల్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వరద బాధిత గ్రామాల్లో పర్యటించినప్పుడు సిఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎపిఎండిసిలో సాయిమెల్ల వెంకటసుబ్బరాజు, సాయిమెల్ల పావని, బీము సుజయ్ కుమార్, బీము అశోక్, కొర్రపాటి రామమూర్తి తనయుడు వినయ్‌కుమార్, కోరిలకు ఎపిఎండిసిలో ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామక పత్రాలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు శనివారం అందజేశారు. సిఎం ఇచ్చిన హామీని నెరవేర్చారని వారు పేర్కొన్నారు. ఎపిఎండిసిలో నెలకు 22 వేలు జీతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ



ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి తదితరులు

నాయకులు యోగేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు పసుపులేటి సుధాకర్, కూండ్ల వెంకటరమణారెడ్డి, పులపత్తూరు సర్పంచ్ జగన్, కోఆప్షన్ సభ్యుడు రాముయాదవ్, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, దాసరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి ఈ ఎన్నికలు చెంపపెట్టు

### భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే : మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, మార్చి 18 ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరిగిన పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో వైసీపీ ప్రభుత్వానికి పెద్ద చెంపపెట్టు అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం వెనుక పట్టభద్రుల కృషి ఎంతో ఉందన్నారు ఈ ఎన్నికల్లో దొడ్డిదారిన ఎలాగైనా లబ్ది పొందాలని వైసీపీ ప్రభుత్వం దొంగ ఓట్లు డబ్బు పంపిణీతో గెలవాలని ప్రయత్నించిన విద్యావంతులు మాత్రం తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో ఓట్లు వేసినట్లు ఆయన తెలిపారువైసీపీ ప్రభుత్వం పై నిరుద్యోగుల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంవత్సరం లక్ష ఉద్యోగాలు ఇస్తామని యువతకు ఆశలు రేపి నిరాశపరిచారు అన్ని అబద్దాలే చెబుతూ పోవడంతో ఆయన పరపతి పోయిందన్నారు ఈ ఎన్నికల్లో 36 మంది ఎమ్మెల్యేలు జెడ్పీ చైర్మన్లు ఆరుగురు ఎంపీలు 167 మంది జడ్పిటిసిలు మండల ప్రెసిడెంట్లు అనేక రకాల కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు ఉన్న పట్టభద్రుల దాటికి వాళ్ళ పరపతి కూడా కాలగర్భంలో కలిసిపోయింది అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిపి ఈ నియోజకవర్గాల్లోని పలు రకాల అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎలాగైనా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ఓడించాలని



ప్రయత్నాలు చేయడం జరిగింది అన్నారు అయితే పట్టభద్రులు ఎవరిని లెక్కచేయకుండా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయడం గెలిపించడం జరిగిందన్నారు వారికి ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారికి రుణపడి ఉంటామని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసీపీ పార్టీ తుడిచిపెట్టుకొని పోతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు వస్తారని రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

## వైసీపీ అరాచకపాలనకు అంతం ప్రారంభమైంది : మండిపల్లి

వార్త IVవ పేజీలో

## లోకేష్ అనుచిత వ్యాఖ్యలపై వైసిపి నిరసనలు

మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రెండు రోజుల క్రితం మొలకల చెరువులో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నియోజకవర్గ వైసిపి నాయకులు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా తంబళ్లపల్లెలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక నారాలోకేష్ ఇష్టానుసారం అనుచిత వ్యాఖ్యలు చేయడం పద్దతి కాదన్నారు. విదేశాల్లో లోకేష్ క్లబ్‌ల్లో అమ్మాయిలతో చేసిన ఫోటోలతో వారు నిరసన చేపట్టారు. స్థాయికి మించి విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. అనం తరం మొలకలచెరువులో ర్యాలీ నిర్వహించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి ఛైర్మెన్ సురేంద్ర, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు రవీంద్రారెడ్డి, ఎంపిపిలు సాయిలీల, మహమ్మద్, దస్తగిరి, నారాయణరెడ్డి, జడ్పిటిసి మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతంపై కార్యకర్తల్లో ఉత్తేజం

### రాజంపేట టిడిపి ఎంపి అభ్యర్థి గంటానరహరి

మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :



మదనపల్లె, పీలేరు, పుంగనూరు, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో 14 రోజులు పాటు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రతో కార్యకర్తల్లో ఉత్తేజం నెలకొందని రాజంపేట టిడిపి ఎంపి అభ్యర్థి గంటానరహరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైసిపి నాయ కుల ఎన్ని అడ్డంకులు సృష్టించిన, కేసులు నమోదు చేసి లోకేష్ పాదయాత్ర విజయవంతం పట్ల అందరికి కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో విసుగు పోయిన పట్టభద్రులు ఆ పార్టీకి బుద్దిచెప్పి టిడిపి అభ్యర్థులను గెలిపించడం పై అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తరహాలోనే రాబోయే సాధారణ ఎన్నికలు కూడా ఫలితాలు వస్తాయన్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటాం

### రాయల్ చారిటిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :



నిరుపేదలను ఆదుకోవడానికి ఎల్లవేలలా ముందు ఉంటామని ఇరిగేషన్ ఇంజనీర్, రాయల్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు రాయల్‌బాబు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. జీవనోపాధి నిమిత్తం బీహార్ నుంచి మదనపల్లెకు వచ్చిన మహమ్మద్ సైమా దంపతుల కుమారుడు సుహేల్ తంబి అనారోగ్యంగో మృతి చెందడంతో రాయల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. దాన సంస్కరాలకు చిల్లిగవ్వ లేకపోవడంతో విషయం తెలుసుకొన్న రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్ పౌండేషన్ తరపున దాన సంస్కారాలు నిర్వహించారు. గతంలో కూడా కరోనా సమయంలో మృతి చెందిన వందలాది మంది నిరుపేదలకు కులమతాలకు అతీతంగా అంత్యక్రియలు చేసిన విషయం గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కదాడిలో ఒకరికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, మార్చి 18 ప్రభాతవార్త:

కుక్కదాడిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీకి చెందిన రెడ్డప్ప(40) కూలిపనులు చేస్తుండేవాడు. ఈ క్రమంలో శనివారం పట్టణంలో పనులు చేసేందుకు నడిచి వెలుతుండగా దారిలో ఓ కుక్క దూసుకొచ్చి దాడి చేసింది. ఈ ఘటనలో రెడ్డప్ప తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు బాధితున్ని ఆటోలో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

రామసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త:



చెంబకూరు పంచాయితీ గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఓ సురేష్‌బాబు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఆయుస్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ వంటి కార్య క్రమాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. సిఎం ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెనకు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ఎంపిడిఓతో పాటు కార్యదర్శి మునుస్వామినాయక్, వెల్పేర్ అసిస్టెంట్ హరీష్ పాల్గొన్నారు.


## చెత్త సంపద కేంద్రాల తనిఖీ

నిమ్మనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని తవళం, అగ్రహారం గ్రామ పంచాయితీ చెత్త సంపద కేంద్రాలను డిఎల్‌పిఓ ధనలక్ష్మి శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈమెవెంట ఎంపిడిఓ లీలామాధవి, గ్రామ కార్యదర్శి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గేట్ ఫలితాల్లో కేఎస్ఆర్ఎం. విద్యార్థుల ప్రతిభ

కడప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



వి.భావన (ఇసిఇ), వి.బి. సాయి పవన్ (సివిల్) పి.ఓ. వంశీదర్ (మెకానికల్)

గేట్ (గ్రాడ్యుయేట్ ఆటిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ 2023) ఫలితాల్లో కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఆల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (2017-21) బ్యాచ్ పూర్వ విద్యార్థిని వి. భావన అనే విద్యార్థిని ఆల్ ఇండియా 841స్కోర్ తో 42 వ ర్యాంక్, ప్రస్తుతం బీ.టెక్ సివిల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఏస్. వి. సాయి పవన్ అనే విద్యార్థి,ఆల్ ఇండియా గేట్ 345 స్కోర్ తో 11,847 రాంక్ , మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న పి. ఓ. వంశీధర్ అనే విద్యార్థి ఆల్ ఇండియా గేట్ 269 స్కోర్ తో 15,189 ర్యాంక్ సాధించారని కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు స్పందిస్తూ వి.భావన (ఇసిఇ) మాట్లాడుతూ మొదటి నుంచి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, సమగ్ర ప్లానింగ్ క్రమశిక్షణతో కళాశాల వనరులు ఉపయోగించుకొని అధ్యాపకులు అందించిన గైడెన్స్ ద్వారా నేను ఈ ర్యాంకు సాధించానని ఐఐటీలో ఎంటెక్ వివిఎల్ఎస్ఐలో చేరి చిప్ ఆధారిత రంగంలో భారతదేశానికి సేవలు అందిస్తానని తెలిపారు. మరొక విద్యార్థి ఏస్.వి.సాయి పవన్ (సివిల్ ఇంజనీరింగ్) మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం కళాశాల అధ్యాపకులు మార్గదర్శకాలు, మెలకువులు పాటించి సన్నద్ధమయ్యానని ఎన్ఐటిలో చేరి సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ముఖ్యంగా నిర్మాణరంగంలో పరిశోధనలు చేసి తమ లక్ష్యమని సాధిస్తామి తెలిపారు. మరొక విద్యార్థి పి.ఓ.వంశీదర్ (మెకానికల్ ఇంజనీరింగ్) చదువుకు పేదరికం అడ్డు కాదని కళాశాలలో చేరినప్పటి నుంచి రెండవ ఏడాది నుంచి ప్రణాళికతో అధ్యాపకులు అందించిన సూచనలతో దృఢ సంకల్పంతో ప్రయత్నం చేశానని ఎన్ఐటిలో చేరి ఆటోమొబైల్ రంగంలో మెషిన్ డిజైన్ పూర్తి చేసి, ఆటోమొబైల్ రంగంలో సేవలందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆలిండియా లెవెల్లో గేట్ లో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సంబంధిత విభాగాధిపతులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## మర్యాదపూర్వ కలయిక

కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త:



నగరంలోని స్థానిక చలమారెడ్డి పల్లెలోని కీర్తి శేషులు నంద్యాల సుబ్బరా యుడు కుమారుడు నంద్యాల రవికుమార్ భక్తుల రవీంద్ర, చల్లా సుధాకర్, గండి కోట పవన్‌కుమార్ స్థానిక తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబును తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకోష్ యాదవ్, షేక్ నూర్ బాషా పాల్గొన్నారు.

## ప్రభుత్వం కళ్లు తెరవాలి : నీలి శ్రీనివాసరావు

కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్సీనసప ఎన్నికల ఫలితాలను చూస్తే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలు, టీచర్స్ ఎమ్మె ల్సీ స్థానాలు మాత్రమే ప్రభుత్వం గెలుచు కోగలిగిందంటే 108 నియోజక వర్గాల్లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం ప్రభుత్వం కోల్పోయిందంటే ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలు కోరు కునే విధంగా పాలన అంది స్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, సూర్యుడు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 18, ప్రభాతవార్త:



ఈనెల 17వ తేదీ శుక్రవారం ప్రొద్దుటూరు వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన యువజనోత్సవ ఇన్నోవిట్-2023 కార్యక్రమంలో భాగంగా జరిపిన ఖోఖో క్రీడ నందు సాయిరాజేశ్వరి ఇన్‌సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినిలు విన్నర్స్‌గాను, విద్యార్థులు రన్నర్స్‌గాను విజయం సాధించారని అలాగే బీటెక్ 3వ సంవత్సరం ఈఈఈకి చెందిన గురుదేవి పేపర్ ప్రజెంటేషన్‌లో మొదటి బహుమతి సాధించారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, పీడీ పి.చరణ్ కుమార్‌రెడ్డి అభినందించారు.

## వర్షాలకు భారీ నష్టం

కడప కార్పొరేషన్, మార్చి 18, ప్రభాతవార్త:



కడప నగరంలో గురువారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాల కారణంగా పాత కడప గ్రామంలోని గృహలక్ష్మీ ఫుడ్ ఇండస్ట్రీస్‌కు భారీ నష్టం వాటిల్లింది. శనివారం వారు మాట్లా డుతూ భీకరమైన ఈదురు గాలులతో ఫ్యాక్టరీపై కప్పు ఎగిరి పడిపోయింది. దాదాపు 10 నుంచి 12 టన్నుల మేరకు పసుపు పొడి తడిసి ముదవడంతో నష్టం వాటిల్లిందని ఫ్యాక్టరీ యాజమాన్యం, సిబ్బంది విచారం వ్యక్తం చేశారు.

## ఎస్పీని కలిసిన కడప హోటల్ అండ్ ఫుడ్ అసోసియేషన్ నేతలు

కడప కార్పొరేషన్, మార్చి 18, ప్రభాతవార్త:



శనివారం కడప నగరంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్‌ను కడప హోటల్ అండ్ ఫుడ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిన్నపరెడ్డి సలహా మేరకు కడప హోటల్స్ ఫుడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రషీద్‌ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. హోటల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విలేకరులతో రషీద్‌ఖాన్ మాట్లాడుతూ హోటల్స్‌కు రాత్రి 10.30 గంటల వరకు ఉన్న పోలీసు అనుమతి సమయాన్ని రంజాన్ నెల సందర్భంగా రాత్రి 12 గంటల వరకు ఉండేలా పొడిగించాలని విజ్ఞప్తి చేశా మన్నారు. సాధారణంగా ఉన్న సమయాన్ని 11 గంటల వరకు పొడి గించాలని కూడా కోరినట్లు తెలిపారు. పోలీసులు అనుమతి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా ఎస్పీ స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కడప హోటల్స్ అండ్ ఫుడ్ అసోసియేషన్ సెక్రటరీ ఎం. నవీన్, జాయింట్ సెక్రటరీలు షేక్ ఫరూక్, రెడ్డిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి పటిష్ట చర్యలు

### నియోజకవర్గ నాయకులు వేల్పుల శ్రీధర్

మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి పటిష్ట చర్యలు చేపట్ట నున్నట్లు నాయకులు, మాజీ పట్టణ అధ్యక్షులు వేల్పుల శ్రీధర్ తెలిపారు. శని వారం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించి 101టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. రాబోయే 2024 ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని పూజలు జరిపించామన్నారు. దేశంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీని అదరించాలని కోరారు. 100ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్‌ను ప్రతి ఒక్కరూ బలపరచాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్, నాయకులు బాబ్‌జాన్, తేజ, చాను, విష్ణు, హరి, చందు, నరేంద్ర పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మార్చి 18 ప్రభాతవార్త:

ఓ మహిళ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన రెడ్డమ్మ(50) కూలిపనులు చేస్తుండేది. ఈ క్రమంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఈమె శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## టిడిపి గెలుపుపై సంబరాలు

రామసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త:



రామసముద్రం మండలం చెంబకూరు పంచాయితీ కేంద్రంలో టిడిపి శ్రేణులు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం వరించిన కంచర్ల శ్రీకాంత్ గెలుపొందంపై టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. స్థానిక బస్టాండులో టిడిపి జెండా ఆవిష్కరించి టపాకాయలు కాల్చా రు. స్వీట్లు పంచిపెట్టారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేస్తామని, సిఎంగా చంద్రబాబునాయుడు చేస్తామని వారు తెలిపారు. నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర యువకుల్లో ఉత్సాహం తెచ్చిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జెల సీతప్ప, టేకుపల్లె రమణ, రాగాని వెంకటేష్, కె.రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి నాగరాజు, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ

జమ్మలమడుగు, మార్చి 18, ప్రభాతవార్త:



త్రైత సిద్ధాంతం తెలుగు సంవత్సర క్యాలెండర్లను జమ్మలమడుగు డీఎస్పీ ఎన్.నాగరాజు శనివారం ఆవిష్కరించారు. ప్రబోధ సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక సభ్యులు జమ్మలమడుగు శాఖ ఆధ్వర్యంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఉగాది పండగ సంతోషంతో చేసుకోవాలని ఆ దేవ దేవుడు శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నానన్నారు. ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక జమ్మల మడుగు శాఖ వారు జమ్మలమడుగు పట్టణమంతా ప్రభుత్వ కార్యాలయాల్లో అనగా డీఎస్పీ, సీఐ, ఆర్డీవో, ప్రభుత్వ ఆసుపత్రులు, పోస్టాఫీస్, సబ్ జైలు కార్య నిర్వహణాధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు నాగరాజు, నరసింహులు, వెంకటరెడ్డి, చలపతి, రమణ, మల్లీశ్వరి, మోక్ష, సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం విజయం వైకాపా పతనానికి నాంది

### టిడిపి సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త



జగన్‌మోహన్‌రాజు కార్యాలయం వద్ద తెలుగుతమ్ముళ్ల సంబరాలు

రాష్ట్రంలో పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం వైకాపా సర్కార్ పతనానికి నాంది అని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శని వారం రాయలసీమ పశ్చిమ ప్రాంత పట్ట భద్రుల టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి విజయవంతో ఆర్ఎస్ రోడ్డులోని జగన్‌రాజు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వైకాపా చెంపపెట్టు లాంటివన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీకి పులివెందులతో పాటు రాష్ట్రంలో మెజారిటి సీట్లు గెలుచుకోవ డం ఖాయమన్నారు. నవా యంధ్ర స్ఫూర్తి ప్రధాత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపైనే రాష్ట్ర ప్రజలకు నమ్మకం ఉందన్నారు. జగన్‌కు ఎందుకు ఓట్లు వేశామా అని ఇప్పుడు బాధడుతున్నారని అందుకే పట్టభద్రుల ఎన్నికల్లో గుణపా ఠం చెప్పారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ యెద్దల విజయ సాగర్, తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సమ్మెట శివప్రసాద్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు రాముయాదవ్, టిఎన్ఎస్ఎఫ్ పార్టమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, మహిళ ఉపాధ్యక్షురాలు వాణి, పరశురాం, రాయపాటి సతీష్, సూర్య, వినోద్‌రెడ్డి, తోట శివశంకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయవంతో బత్యాల చెంగల్‌రాయులు ఆధ్వర్యంలో నేతలు సంబంరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ సుధాకర్, ప్రతాప్‌రాజు, గన్నె సుబ్బరసయ్య, సంజీవరావు, సుబ్రమణ్యంనాయుడు, గుగ్గిళ్ల చంద్రమౌళి, ఇడిమడకల కుమార్, కొండా శ్రీను, బాలాజి, మేడా ముని తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్

కమలాపురం, మార్చి 18, ప్రభాతవార్త:



స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కాలేజీ విద్యార్థి జి.రవిశంకర్ (సెకెండ్ ఇయర్, బీకాం) క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచాడు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ కాలేజీయేట్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఛండీఘడ్ యూనివర్శిటీ మార్చి 15 నుంచి 18 తేదీలలో నిర్వహించగా ఈ పోటీలలో పాల్గొన్న రవిశంకర్ బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థికి కళాశాల ప్రిన్సిపల్ సీవీ రాజగోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.కృష్ణ, పీడీ నరహరి, జిమ్ మాస్టర్ సుమన్‌లు అభినందించారు.

## ఇరువురికి జాతీయ ఉత్తమ సేవా పురస్కారం

కమలాపురం, మార్చి 18, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర ఆర్కె ఫౌండేషన్ అనాథాశ్రమం వారు 2వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి మధిరరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో జబర్దస్త్, అప్పారావు, సినిమా యాక్టర్, ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్ సింధు తపస్వీల చేతుల మీదుగా అభిచారిటబుల్ ట్రస్ట్ విజయబాబు, ముదిరాజ్, కడప జిల్లా ప్రసిడెంట్ రాములకు జాతీయ పురస్కారాన్ని అందజేసి సన్మానించారు.

## వార్తకు స్పందన

కమలాపురం, మార్చి 18, ప్రభాతవార్త:

దవాఖానాలో దాహం పేరుతో 15వ తేదీన వార్త కథనం ప్రచురించడంతో స్పందించిన జిల్లా అధికారులు స్థానిక డాక్టర్లను నివేదిక కోరడంతో పాటు వెంటనే మరమ్మతులు చేసి నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించడంతో 5 నెలలుగా రాని నీరు ఒక్క రోజులోనే మరమ్మతులు చేయించారు. నీటి సమస్య పరిష్కారం కావడంతో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు వార్త పత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా స్వామ్యానికి పట్టం కట్టిన పట్టభద్రులకు అభినందనలు

కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త:



సీఎం జగన్ అధికారంలోకి వచ్చి విద్యా వంతులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, యువతను నమ్మించి మోసగించినందుకు నిదర్శనంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ పట్టభద్రుల ఎన్నికల్లో పూర్తిగా టీడీపీ బలపరిచిన అభ్యర్థులు గెలవడంతో జగన్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎన్నికల లో 175 కు 175 స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంటుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు పేర్కొన్నారు. శనివారం అనంతపురం ఎన్నికల కౌంటింగ్ పరిశీలనలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం పట్ల అన్ని ప్రాంతాలల్లో అన్ని వర్గాల్లో అసంతృప్తి స్పష్టం గా కనిపిస్తోందన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, కడప పార్లమెంటు టీడీపీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు ప్రసాద్, రామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## కూతురు కోసం ఎదురు చూసి మృతి చెందిన వృద్ధురాలు

మదనపల్లెక్రైం, మార్చి 18 ప్రభాతవార్త:

పట్టణంలోని ఆర్టీసి బస్టాండు ఆవరణంలో 4నెలల క్రితం ఓ వృద్ధురాలు సుశీల ఆర్టీసి బస్టాండు చేరుకొంది. సుశీల(70) గత నాలుగు రోజులుగా బస్టాండులో ఒంటరిగా ఉంది. ఈమెకు అనారోగ్యం పట్టుకొంది. రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ, ఆర్టీసి అధికారుల సూచనల మేరకు చైతన్య స్వచ్ఛందసంస్థలో చేర్పించగా ఈమెకు వారు వైద్యసదుపాయాలు అందించి నాలుగు నెలలు సంరక్షించారు. శనివారం ఉదయం ఆమె మృతి చెందింది. చైతన్య స్వచ్ఛంద సేవాసంఘం నిర్వాహకులు ఆనందం, కవిత, మదనపల్లె రెండవ పట్టణ హెడ్‌కానిస్టుబుల్ రామ్మూర్తి, సిఐ ఆదేశాల మేరకు హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయ పద్ధతిలో దహనసంస్కారాలు నిర్వహించారు.

## నందలూరులో టిడిపి విజయోత్సవాలు

నందలూరు, మార్చి 18 ప్రభాతవార్త




పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అధిక మెజారిటితో గెలవడంతో నందలూరు మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబునాయుడికి, లోకేష్‌కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడుకు మద్ధతుగా టిడిపి నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇన్‌చార్జి పసుపులేటి ప్రవీణ్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టభద్రులు సత్తా ఏంటో ఎన్నికల్లో చూపించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కుప్పంలో గెలవానుకుంటే పులివెందులలో పట్టభద్రులు సత్తా ఏంటో చూపించారని ఇప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చుక్కా యానాది నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుండు సురేష్, చామంచి పెంచలయ్య, వెంకటసుబ్బయ్య, మొగిలికాలు శివ, పెంచలయ్య, ఉప్పులేటి రెడ్డయ్య, గనపతి, కుర్రా మణి, మునుస్వామి, గంగనపల్లి శ్రీను, హరి, పెంచలయ్య, రాము, ముర్ర సుబ్బరాయుడు, ఎంపి రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలి

### - సీపీఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ

కడప ఏడురోడ్లు, మార్చి 18, ప్రభాతవార్త:



కడప నగరంలో చిన్నపాటి వర్షానికే ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాల్లో పదే పదే డ్రైనేజీ మురుగు నీరు రోడ్లపై తిష్ట వేస్తున్నదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ నగర నాయకులు ఆర్టీసీ బస్టాండు తూర్పు వైపు కాంప్లెక్సు వద్ద ప్రధాన రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు మురుగు నీటిని పరిశీలించారు. ఈ సంద ర్భంగా వెంకట శివ మాట్లాడుతూ వర్షం వచ్చి పోయిన 36 గంటల తరువాత కూడా డ్రైనేజీ నీల్లు ప్రధాన రోడ్లపై నిలిచి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ఆర్టీసీ బస్టాండు ఔట్ గేట్ మొదలు కొని ఎడమ వైప జిల్లా కోర్టు వరకు ఉన్న డ్రైనేజీ కాలువ పరిసర ప్రాంతం వర్షం వచ్చిన ప్రతి సారి మురుగు నీరు రోడ్లపై నిలిచి బురదతో ఇబ్బందికరంగా ఉండడం దారుణమన్నారు. పన్నుల వసూళ్లలో ముందున్న అధికారులు నగరాభివృద్ధి పనులు చేపట్టడంలో వెనకంజలో ఉన్నా రన్నారు. ఇప్పటికైనా మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్‌రెడ్డి, గంగా సురేష్, పగడపూల మల్లికార్జున, వడ్ల భాగ్యలక్ష్మి, వీరాంజనేయులు, నరసింహాచారి పాల్గొన్నారు.

## ఆస్థాన ఏ షహమీరియా దర్గా గంధోత్సవాలు

కడప ఏడురోడ్లు, మార్చి 18, ప్రభాతవార్త:



నగరంలోని రవీంద్రనగర్‌లో వెలసి ఉన్న చారిత్రాత్మకమైన ఆస్థాన ఏ షహమీరియా దర్గాలోని హజరత్ ఖాజా సయ్యద్ షా అబ్దుల్ హక్ (ర.అ) (ఉరఫ్) షహమీర్ బాషా సాహెబ్ ఖిబ్లా (ర.అ) చిష్టివుల్ ఖాదిరి సాహెబ్ గంధం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్థాన ఏ షహమీరియా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా హుసేని బాషా షహమీరి సాహెబ్ తన స్వగృహం నుంచి గంధం కళశాన్ని పకీర్ల మేళ తాళాలతో దర్గా వద్దకు చేరి దర్గాలో పఉాల చాదర్లు సమర్పించి ఫాతెహా చేసి దర్గాలో గంధాన్ని సమర్పించారు. నాతియా మెహఫిల్, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తాదులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీకి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లయింది


కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి చావు తప్పి కన్ను లొట్ట పోయిన చందంగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్, ఏపీసీసీ మెంబర్ బండి జకరయ్య అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇన్ని కుట్రలు, కుతంత్రాలు నిస్సంకోచంగా నిస్సిగ్గుగా నీతి మాలిన పనులు చేసినా మెజార్టీ స్థానాలు గెలుచుకున్నా కానీ అతి స్వల్ప మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ రకంగా చూసుకుంటే 2024 ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదన్నారు. ప్రభుత్వ పలుకుబడిని, అధికారులను, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను, వాలంటీర్లను ఇష్టానురీతిన ఉపయోగించారు. అధికారులు సిగ్గు విడిచి వైసీపీ నాయకులు చెప్పినట్లు చేయడం దురదృష్టకరమన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అధికారులు కూడా అధికార పార్టీకి తల ఊపడం శోచనీయమన్నారు. ప్రజలకు చేసిన పాపాలన్నీ వైసీపీని వెంటాడుతోందన్నారు. ఇప్పటికైనా జగన్ తల పొగరు దించుకొని సక్రమమైన ప్రజా పాలన చేయాలని హితవు పలికారు.

## నూతన జిల్లా కమిటీ ఎన్నిక

కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త:



ఏపీ ఎమ్మార్పీఎస్ ముఖ్య నేతల సమావేశం కడప నగరంలోని స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహిం చారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన జిల్లా కమిటీని ఆయన ప్రకటించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా ఎదురూరు బాబు, జిల్లా కార్యదర్శిగా కొట్టం సుబ్బారావును రాయలసీమ ప్రధాన కార్యదర్శిగా మేకల ఆంజనేయులు, ఏపీ ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు పూసపాటి వెంకట నవీన్‌ను ఎన్నిక చేశామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సోమరాజు విలేకరులతో మాట్లాడుతూ సామాజిక సామాజిక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు క్షేత్ర స్థాయిలో తెలుసుకునేందుకు ఈనెల 25న అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిసారు. కార్యక్రమంలో ముందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పెద్దపల్లి శేఖర్, జిల్లా అధ్యక్షుడు బాబు, రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజుకు స్వాగతం పలికారు.

## రామగోపాల్‌రెడ్డి విజయంపై భూపేష్‌రెడ్డి హర్షం

జమ్మలమడుగు, మార్చి 18, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించడంతో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదేశాల మేరకు తెదేపా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ స్వీట్లు పంచుకున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అభినందనలు తెలిపిన వార్త సిబ్బంది



కడప, మార్చి 18 ప్రభాతవార్త :

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన సాయిబాబా విద్యాసంస్థల అధినేత యం.వి.రామచంద్రారెడ్డిని కలసి శనివారం శుభాకాంక్షలు తెలిపిన వార్త బ్రాంచ్ మేనేజర్, బ్యూరో రఘునాధ, సర్క్యులేషన్ సీనియర్ మేనేజర్ సీనియర్ మేనేజర్ ఎన్. వెంకటేశ్వర రావు, అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ గురు ప్రసాద్, అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ బాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## సీఎం ఇలాఖాలో ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయం

– వైకాపా అభ్యర్థి రవీంద్రారెడ్డిపై 7543 ఓట్ల తేడాతో గెలుపు

పులివెందుల, మార్చి 18, ప్రభాతవార్త :



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం (కడప–అనంతపురం–కర్నూలు) ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయవం సాధించారు. అనంతపురం నగరంలోని జేఎన్‌టీయూ కళాశాలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా గురువారం ఉదయం 8.00గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టగా శనివారం రాత్రి 8.00గంటల వరకు నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికీ సరైన మెజార్టీ దక్కకపోగా అనంతరం ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టి 7543 ఓట్ల తేడాతో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు నాగలక్ష్మి ప్రకటించారు. ఈ కౌంటింగ్‌లో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి 109781 ఓట్లు రాగా వెన్నపూస రవీంద్రారెడ్డికి 102238ఓట్లు వచ్చాయి. మొదటి నుంచి తెదేపా, వైకాపా అభ్యర్థుల మధ్య పోటాపోటీగా సాగింది. వైఎస్ఆర్‌సీపీ స్వల్ప ఆధిక్యంలో ఉన్నా చివరకు రెండో ప్రాధాన్యత ఓట్లలో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి తన సత్తా చాటారు. రామగోపాల్‌రెడ్డి విజయం పట్ల కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.

## ప్రవీణ్ ప్రకాష్‌ను కలిసిన డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు

రాయచోటి, మార్చి 18ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పర్యటనలో ఉన్నత పాఠశాలకు శనివారం వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను వైఎస్సార్ 98 డిఎస్సీ క్వాలిఫైడ్ ్ సంఘం ప్రతినిధు ల బృంధం గన్నా వెంకటరమణ, అబ్బవరం వెంకటరమణారెడ్డి, విల్వపతిరెడ్డి, యర్రపురెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. గత 25 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉన్న సమస్యను ఒక్క సంతకంతో పరిష్కరించి 4534 మంది జీవితాల్లో వెలుగులు నింపి, న్యాయం బతికే ఉందని నిరూపిం చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పించి త్వరితగతిన ఉద్యోగాలు రావడంతో విశేష కృషి చేసు ్తన్నందుకు ప్రవీణ్ ప్రకాష్‌కు ప్రత్యేకంగా ధన్యవాదములు, కృజ్ఞతలు

## వసతి గృహం ఆకస్మిక తనిఖీ

గాలివీడు, మార్చి 18ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శనివారం అన్నమయ్య జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి డి.జాకీర్ హుస్సేన్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల అందిస్తున్నారా లేదా అని విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్‌లో జరగనున్న 10వ తగరతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్ పరికరాలను, మరుగుదొడ్లు, వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.కార్యక్రమంలో వార్డెన్ రవీంద్ర నాయక్, రవిబాబు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.54.42 లక్షలు పలికిన సంత వేలం

గాలివీడు, మార్చి 18ప్రభాతవార్త:5



పశువుల సంత, కూరగాయల సంత, బస్టాండ్ గేటుకు గాను గాలివీడు పంచాయతీ వేలంపాటలో రూ.54.42 లక్షలకు నాయునివారిపల్లెకు చెందిన కె. బాలప్ప నాయుడు దక్కించుకున్నట్లు రాయచోటి డిఎల్పీవో నారాయణ తెలిపారు. శనివారం గాలివీడు పంచాయతీ కార్యాలయంలో ఎంపిడివో శేఖర్‌నాయక్, వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ సమక్షంలో ఈ వేలం పాటను నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా పశువుల సంత రూ.30,11,500, కూరగాయల సంత రూ.15,50,000 బస్టాండ్ గేట్ రూ. 8,80,500 గరిష్ట వేలానికి బాలప్ప నాయుడు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడు వేలంపాట ద్వారా పంచాయతీ ఆదాయం పెరగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈవేలంపాటలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లు గుంతలు పూడ్చివేత

రాయచోటి, మార్చి 18ప్రభాతవార్త:2,3



రాయచోటి పట్టణం పూలతోట హరిజనవాడలో సిమెంట్ రోడ్ల యందు గల గుంతల పూడ్చివేత పనులను మున్సిపల్ కౌన్సిలర్ సుగవాసి పద్మావతి శనివారం ప్రారంభించారు. సిమెంట్ రోడ్లు వాటర్ పైప్ లైన్‌ల కోసం ఇష్టారాజ్యంగా తవ్వివేయడంవల్ల రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. అందుకే మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి రోడ్ల యందు గల గుంతలను పోర ్చడానికి నిర్ణయం తీసుకుని పనులను ప్రారంభించారు. దీంతో ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలిగినట్లు అవుతుంది.కార్యక్రమంలో భాగ్యమ్మ, రమణ, ఈశ్వరయ్య, వైసిపి నాయకులు సుఖవాసి శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి గెలుపుతో ఒంటిమిట్టలో సంబరాలు

జగన్ పతనం పులివెందులనుంచే ప్రారంభం: కోమరా వెంకటనరసయ్య

ఒంటిమిట్టమార్చి18ప్రబాతవార్త:

పశ్చిమ పట్టు భద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి గోపాల్‌రెడ్డి గెలుపొందడంతో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకుడు సంభరాలు చేసుకున్నరు. కాడప–చెన్నై ప్రదాన రహదారిలో బణా సంచాకాల్చుతూ స్వీట్లు పంఫిణి చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కల్లు గీత కార్మికుల కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య మాట్లాడుతూజగన్‌మోహన్‌రెడ్డి పతనం పులివెందుల నుంచే ప్రారంభమైందని తెలిపారు. వైకా పాపార్టీని బంగాళాఖాతంలో ప్రజలు కలపడం ఖాయమన్నారు.జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ నిరుద్యోగులకు నాలు గు సంవత్సరాలపాటు దారుణంగా మెసగించారని ఇందుకు ప్రతి ఫలం గా పట్టు భద్రులు భూమిరెడ్డికి ఓట్లు వేసి బుద్ధి చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు శివారెడ్డి, మామిళ్ళ శ్రీహరి, బొడిచర్ల శ్రీనివాసులు, శరత్‌రెడ్డి,చాంద్‌బాషా, పసుపులేటి వెంకటరమణ, షేక్ రంతుల్లా, పలుకూరి ఆంజనేయులు, శ్రీరాములు తిదితర నాయకులు పాల్గోన్నారు.

## అంగన్వాడీ టీచర్లను, ఆయాల పోస్టులను భర్తీ చేయాలి

ఏఐటియూసి నాయకుల విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, మార్చి 18, ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్లు ఆయాల పోస్టులను భర్తీ చేయాలని ఎఐటిసి పట్టణ సమితి పట్టణ సిడిపిఓ కు విజ్ఞప్తి చేసింది ఈ సందర్భంగా ఒక వినతిపత్రం అందజేశారు. సుబ్బిరెడ్డి కొట్టాలలోని అంగన్వాడీ కేంద్రానికి చెందిన కార్యకర్త ప్రవీణ సూపర్వైజర్ గా ప్రమోట్ అయ్యారన్నారు. ఈ స్థానంలో అర్బన్ కు సంబంధించిన వారిని కాకుండా రూరల్ లో పనిచేస్తున్న రామరత్నమ్మ సుబ్బిరెడ్డి కొట్టాల రెసిడెన్సి తో దరఖాస్తు చేసుకున్నదని తెలిసిందని గతంలో ఆమె సంజీవనగర్ లో పనిచేస్తూ రూరల్ లో ఖాళీ ఏర్పడ్డప్పుడు అమృత నగర్ లో రెసిడెన్సి పొంది అక్కడికి మార్పించుకుందన్నారు తిరిగి ఇప్పుడు అర్బన్ లో టీచర్ పోస్టు ఖాళీ అయినా నేపథ్యంలో తనను ప్రమోట్ చేయాలని చట్టాలను దుర్యోగం చేస్తూ ఐసిడిఎస్ శాఖ అధికారులను మోసం చేస్తూ దరఖాస్తు చేసుకుందన్నారు. ఈమెపై చర్యలు తీసుకోవాలని,అర్బన్ లో ఖాళీ స్థాయి స్థానాల్లో అర్హులైన ఆయాలకు లేదా స్థానికులకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు రామరత్నమ్మ తప్పుడు ధ్రువీకరణ పత్రంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## వైసీపీ అరాచకపాలనకు అంతం ప్రారంభమైంది : మండిపల్లి



రాయచోటి, మార్చి 18, ప్రభాతవార్త :

ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు అంతమొందించే రోజులు ప్రారంభమయ్యాయని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. రాయచోటిలోని మండిపల్లి భవన్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో దొడ్డిదారిన ఎలాగైనా లబ్దిపొందాలనే ఆశయంతో దొంగ ఓట్లతో, నోట్ల ప్రవాహం చేపట్టినా, వ్యవస్థలను తమ గుప్పిట్లో ఉంచుకుని ఎన్ని కుట్రలుపన్నినా చివరకు విద్యావంతులు తెలుగుదేశం పార్టీపై విజ్ఞతతో టిడిపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించారు. అమలుకు సాధ్యంకానీ హామీలతో యువతకు ప్రతి సంవత్సరం లక్షల ఉద్యోగాలు ఇస్తానని యువతను నమ్మపలికి, రాష్ట్రంలో ఉన్న యువత ఆశపడి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే, అధికారం చేపట్టినప్పటినుంచి నాలుగు సంవత్సరాలుగా కనీసం ఒక పరిశ్రమ గానీ, ఒక కంపెనీ కూడా స్థాపించకుండా ఉపాధి కల్పనలో విఫలం చెందిన నిరుద్యోగ యువత ఆలోచించి చంద్రబాబు వస్తేనే యువతకు ఉపాధి, చదువుకున్న వారికి ఉద్యోగాలు వస్తాయనే గట్టి నమ్మకంతో నేడు పట్టభద్రుల మండలి ఎన్నికల్లో అనూహ్యమైన విజయాన్ని టిడిపికి అందించారు. నాలుగేళ్ల నుండి దౌర్జన్య పాలనతో విసిగిపోయిన ప్రజలు, విద్యావంతులలో ఉన్న ప్రజా వ్యతిరేకతకు ఈ ఎన్నికలు ఉదాహరణ అని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో మూడు ప్రాంతాల ప్రజలను తప్పుదోవ పట్టించి, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టి లబ్దిపొందాలనే పార్టీకి ఉత్తరాంధ్ర ప్రజలు తిరస్కరించి, మూడు రాజధానులు అనే అంశాన్ని తిప్పికొట్టేవిధంగా ఈరోజు తీర్పునిచ్చారని ధ్వజమెత్తారు. ఈ ఎన్నికలు సెమీ ఫైనల్ అన్న నాయకులకు ప్రస్తుత ఫలితాలు చెంపపెట్టు అని, రానున్న ఎన్నికలలో సైతం ఫలితాలు అనూహ్య రీతిలో ఉంటాయని, రాష్ట్రాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ విజయం చారిత్రాత్మక అవసరమన్నారు.

## నాడు పడిన చంద్రబాబునాయుడు కష్టం ఫలించింది

నేటికి చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్న రాష్ట్ర ప్రజలు

పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, మార్చి 18 ప్రభాతవార్త




రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు విసుగు చెందిపోయి ప్రభుత్వాన్ని మార్పు చేసేందుకు తెలుగు రాష్ట్ర ప్రజలు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం నుండి చిట్వేలి రోడ్డు నందు, ప్రధాన రహదారిలో పాదచారులకు దాదాపు 500 మందికి మితాయిలను అందజేసి నారా చంద్రబాబునాయుడు జిందాబాద్, నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, జై తెలుగుదేశం అంటూ భారీ నినాదాలతో పంతగాని నరసింహప్రసాద్ హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, స్వర్ణాంధ్ర రూపకర్త, అమరావతి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు రాష్ట్ర ప్రజలు ఏకకంఠంతో కోరుకుంటున్నారని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. పంతగాని మాట్లాడుతున్న సందర్భంలో వందలాది మంది బాటసారులు, వ్యాపారులు మీకే మా మద్ధతు, జై పంతగాని, జైజై తెలుగుదేశం అంటూ నినాదాలను హోరెత్తించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బొక్కసం చలపతి, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, చిట్వేలి టిడిపి నాయకులు కట్టా గుండయ్య, కట్టా మనోజ్‌తో పాటు టిడిపి యువ నాయకులు కస్తూరి దినేష్‌నాయుడు, దళిత నాయకుడు కూని చంద్రయ్య, బిసి నాయకులు అమర్, మైనార్టీనాయకులు జుబేర్‌తో పాటు హరి పాల్గొన్నారు. ఈ కార క్రమం అనంతరం పంతగానిని గజమాలలతో ఊరేగింపు చేశారు.

## వైసిపి పతనం తప్పదు

– టిడిపి మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 18ప్రభాతవార్త:



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కడప జిల్లా బి.కోడూరు మండలంలోని మున్నేల్లి పంచాయతీ రాజుపాలెం గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డిల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్‌రెడ్డికి మాకు సహకరించిన భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ అందించిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా వైసిపి పతనానికి మొదటి అడుగు ప్రారంభమైందన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్య, నిరంకుశ, రాక్షస పాలనే నేడు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కారణమనా న్నరు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

బద్వేలు అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త :



పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, ఈవో శివయ్య మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని ఆలయ అర్చకులు రమేష్ శర్మ మంత్రోచ్చరణల మధ్య శ్రీవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు కళ్యాణ మహోత్సవంలో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం భక్తాదులందరికీ ప్రత్యేక అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాదం వితరణకు రామనబోయిన పుల్లయ్య, సతీమణి కృష్ణమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు శివారెడ్డి, చెంచురత్నంతో పాటు ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్యతోపాటు పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు వైకాపాకు శరాఘాతం



వేంపల్లె, మార్చి 18, ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు వైకాపాకు శరాఘాతమని, ప్రభుత్వం పట్ల విద్యావంతుల్లో ఉన్న వ్యతిఏకతకు ఇది ఒక సంకేతమని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పీఆర్సీ సకాలంలో అమలు చేస్తాం, సీపీఎస్ రద్దు చేస్తాం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తాం, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరిస్తాం, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని ఉద్యోగులను నమ్మించి మోసగించిన ఫలితమే ఈ ఘోర పరాజయం అన్నారు. వైకాపా పట్ల అన్ని ప్రాంతాల్లో అన్నివర్గాల్లో ఉన్న అసమ్మతి ఈ ఎన్నికల ఫలితాలలో బయట పడిందన్నారు. డబ్బులు, వెండి నాణేలు పంపిణీ లాంటి ప్రలోభాలు, దౌర్జన్యాలు, దొంగ ఓట్లు కూడా వైకాపా అభ్యర్థుల ఓటమిని ఆపలేక పోవడం గమనార్హం అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రులు వైకాపాను పూర్తిగా తిరస్కరించారన్నారు. ఇప్పటికైనా రాజధానిని అమరావతి నుండి విశాఖకు తరలించే నిర్ణయాన్ని వైకాపా విరమించుకోవాలని ఆయన హితవు పలికారు.

## గేట్‌లో ఆర్.కె.వ్యాలీ విద్యార్థుల సత్తా

వేంపల్లె, మార్చి 18, ప్రభాతవార్త :



గేట్ 2023 ఫలితాల్లో ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు తమ సత్తా చాటినట్లు డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. ఆలిండియా స్థాయిలో జరిగిన ఈ పరీక్షలో ఎంఎంఈ విభాగంలో నవజీవన్‌సాగర్ 7వ ర్యాంకు, కె.లక్ష్మిచంద్రిక 32వ ర్యాంకు సాధించారన్నారు. అలాగే ఎంఎంఈలో ఐదు మంది, సీఎస్‌ఈలో ఒకరు, ఈసీఈలో ఇద్దరు విద్యార్థులు 1000లోపు, 11మంది విద్యార్థులు 5వేల లోపు ర్యాంకులు సాధించారని తెలిపారు. 34మంది విద్యార్థులు గేట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.చెంచురెడ్డి, వీసీ విజయ్‌కుమార్‌లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ రత్నకుమారి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఏఏల శిక్షణా కార్యక్రమం

– ఏడిఏ మర్రిపాటి నాగరాజ

బద్వేలు రూరల్, మార్చి 18 ప్రభాతవార్త :



వ్యవసాయ డివిజన్‌లో బద్వేలు మండల, గ్రామ వ్యవసాయ సంచాలకులకు శనివారం స్థానిక వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో డా॥ వైఎస్సార్ పొలంబడి, ఈ–క్రాప్, సోషియల్ ఆడిట్ మొదలగు కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏడిఏ మర్రిపాటి నాగరాజా మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సంచాలకులు మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అనుకోకుండా భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, రైతులు పంట కోత సమయానికి వచ్చాయి కాబట్టి రైతులకు అందుబాటులో ఉంటూ ప్రతిరోజూ వాతావరణాన్ని బట్టి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని లేదా పై అధికారుల దృష్టికి తీసుకుపోవాలని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, వెలుగు ఏపిఎం సుబ్రమణ్యం, బద్వేలు మండల, గ్రామ వ్యవసాయ సంచాలకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత

– సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి, మార్చి 18ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని టిటిడి పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రసాద్‌బాబుకు తినిపించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చేఎన్నికల్లో అందరూ ఇలాగే సహకరించాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దకారంపల్లె అరుంధతివాడలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ

రాజంపేట అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకారంపల్లె పంచాయతి అరుంధతివాడలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి స్థానిక గ్రామ పెద్దలు శ్రీకారం చుట్టారు. భూమిపూజ కార్యక్రమంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో వైకాపానేతలు చొప్పా ఎల్లారెడ్డి, మిరియాల సురేఖ, అలగనూరు బాబు, ఎంజి పురం ఎంపిటిసి మధుబాబు పాల్గొన్నారు.

## నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం అలుపెరగని కృషి చేయాలి

-మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, జేసీ సాయికాంత్ వర్మ..



కడప కార్పొరేషన్, మార్చి 18, ప్రభాతవార్త:

కృషి దీక్ష పట్టుదలతో విద్యార్థులు చదవాలి. ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కడప మేయర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిలు ఆకాంక్షించారు. చదువులతో పాటుగా క్రీడలలోనూ రాణించాలన్నారు. శుక్రవారం స్థానిక మారుతీ నగర్‌లో నాగార్జున మోడల్ స్కూల్లో ఫెస్టివ్ 2కే 23 పేరిట వేడుకలు నిర్వహించారు. సంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. తెలుగు హిందీ సినీ గీతాలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. నాటికలు, జోక్స్ ఆహుతులను అలరించాయి. అనంతరం విద్యా సంస్థల గ్రూప్ ఛైర్మన్ ఎం.శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవిలు మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన బోధనా పద్ధతులను అనుసరిస్తున్నామన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల పూర్వపు విద్యార్థినే అని వెల్లడించారు. తరగతి గదిలో సాధారణ విద్యార్థినిగా ఉన్నా తరువాత ఉన్నత విద్యను అభ్యసించి 20 సంవత్సరాల తరువాత ఇదే పాఠశాలకు ఐఏఎస్ అధికారిగా అతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం అలుపెరగని కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్కూలు డీన్ కుళాయప్ప, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్రామ సచివాలయాలలో స్పందన

స్పందనకు సచివాలయ సిబ్బంది హాజరుకావాలి

ప్రజా సమస్యల పరిష్కారానికై 'స్పందన' – ఎంపీడీవో రామకృష్ణయ్య

బద్వేలు రూరల్, మార్చి 18 ప్రభాతవార్త :



గ్రామాల అభివృద్ధికై సచివాలయాలు ఏర్పాటుచేసి సామాన్య ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శ్రమిస్తూ సచివాలయాల ద్వారా పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా పేద ప్రజల సమస్యల పరిష్కారానికై 'స్పందన' కార్యక్రమం ప్రతి సోమవారం గతంలో నిర్వహించడం జరిగేదని, అయితే ఇప్పుడు సచివాలయాల పని వేళల్లో ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం పకడ్బందీగా గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన కార్యక్రమంలో ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది హాజరై ప్రజా సమస్యలను తెలుసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. వీలుకాని పక్షంలో పై అధికారి దృష్టికి వారి సమస్యలను తీసుకెళ్ళాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకే స్పందన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ పనివేళల్లో ప్రతిరోజూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలను ప్రజలు అర్జీల రూపంలో అందిస్తే త్వరితగతిన సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తారని ప్రజలకు విన్నవించారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న పక్కా గృహాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పనిచేయాలని సూచించారు. అంతే కాకుండా స్పందనలో ఇచ్చిన అర్జీలు పరిష్కారం కాకుండా పై అధికారికి అర్జీ ఇచ్చినట్లయితే అక్కడ జరిగిన సమస్యలను వెనువెంటనే అడిగి తెలుసుకొని సమస్య పరిష్కరించని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తప్పనిసరిగా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు.

## విద్యార్థులు పరిశోధనలవైపు దృష్టి సారించాలి

వేంపల్లె, మార్చి 18, ప్రభాతవార్త :



విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాలని వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు అన్నారు. వేంపల్లెలోని స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం చిన్ననాటి నుండే అలవడడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఓబుళరెడ్డి, లక్ష్మిప్రసాద్, ప్రసాదరావు, కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టపాసులు కాలుస్తూ టిడిపి కార్యకర్తలు సందడి

సంబేపల్లి, మార్చి 18ప్రభాతవార్త:8



మండల పరిధిలోని శెట్టిపల్లిలో శనివారం మాజీ జడ్పీటిసి తెలుగుదేశం నాయకులు సంబేపల్లి మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు, మల్లు నర్సా రెడ్డి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు చిన్నరెడ్డెయ్య యాదవ్, టిడిపి శ్రేణులుతో కలిసి టపాసులు కాలుస్తూ సందడి చేశారు. అనంతరం నరసారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అఖండ విజయంతో గెలుపొందడం జరిగిందన్నారు. జగన్‌రెడ్డి పని అయిపోయిందని ఈ నియంత పాలన కుదరని ఈ ప్రభుత్వాన్ని మట్టిలో కలిపేస్తామని 108 నియోజకవర్గాల ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అని ప్రతి ఏటా మెగా డిఎస్సీ అని నిరుద్యోగులని నయవంచన చేసిన జగన్‌రెడ్డికి విద్యావంతులు బుద్ధి చెప్పారన్నారు. ఎన్నికల్లో దొడ్డదారిన ఎలాగైనా గెలవాలనే ఆశయంతో దొ ంగ ఓట్లు నోట్ల ప్రవాహం చేపట్టిన అధికారులందరినీ తమ కుప్పట్లో ఉంచుకొని ఎన్ని కుట్రలు పన్నిన చివరకు విద్యావంతులు తెలుగుదేశం పార్టీపై టిడిపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనా న్నరు.

## ప్రత్యేక లోక్‌అదాలత్‌ను వినియోగించుకోండి

న్యాయమూర్తి కె.లత

నందలూరు, మార్చి 18 ప్రభాతవార్త

నందలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ న్యాయమూర్తి కె.లత శనివారం కోర్టు ఆవరణంలో ప్రత్యేక లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 కేసులు (498–ఎ) శాశ్వత పరిష్కారం లభించిందని తెలియజేశారు. పరస్పరం విభేదాలతో విడిపోవాల్సిన రెండు జంటలను న్యాయమూర్తి చొరవతో వారిని ఒకరితో ఒకరిని మాట్లాడించి సమస్యలను పరిష్కరించి వారిని ఒకటిగా కలవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నందలూరు బార్‌సోసియేషన్ అధ్యక్షుడు డి.నరసింహులు, న్యాయవాదులు షేక్ మొహ్మద్, ఆనంద్‌కుమార్, సుబ్రమణ్యం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.